## క్రీడాకారుల వివరాల సేకరణ

జగిత్యాల, సెప్టెంబర్ 19: క్రీడాకారుల్లోని నైపుణ్యతను తెలుసుకొని, వారికి చేయూతనివ్వడానికి వివరాలు సేకరిస్తున్నట్లు జిల్లా యూత్, స్పోర్ట్స్ అధికారి రవికుమార్ తెలిపారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, శిక్షకులు, క్రీడా సంఘాల సభ్యులు ఇచ్చిన ప్రొఫార్మను పూర్తిచేసి ఈనెల 23న సాయంత్రం 4 గంటల్లోగా జిల్లా యువజన, క్రీడా శాఖ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. వివరాలకు సెల్ నంబర్ 90594 65889లో సంప్రదించాలని సూచించారు.

## కార్యవర్గం

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

కొడిమ్యాల, సెప్టెంబర్ 19: పూడూర్ గ్రామంలో గురువారం గౌడ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చల్లూరి వెంకటేశంగౌడ్, ఉపాధ్యక్షుడిగా గడ్డమీది మల్లేశంగౌడ్, డైరెక్టర్లుగా గడ్డమీది కొమురయ్యగౌడ్, గడ్డమీది మహేశ్‌గౌడ్, కందుల రమేశ్‌గౌడ్, పాలకుర్తి గట్టయ్యగౌడ్, తీగల శ్రీనివాస్‌గౌడ్, సుద్దపల్లి నాగరాజుగౌడ్, వొల్లాల సురేశ్‌గౌడ్, బుర్ర ప్రశాంత్‌గౌడ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు వొల్లాల లింగాగౌడ్, గడ్డమీది శ్రీనివాస్‌గౌడ్, గడ్డమీది రమేశ్‌గౌడ్, మల్లేశం గౌడ్, చిన్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ తరగతి గది ప్రారంభం

వెల్గటూర్, సెప్టెంబర్ 19: గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని గురువారం ఎంపీడీవో విజయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం పాఠశాలకు టీవీ బహూకరించిన రమణారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పెగడపల్లి, సెప్టెంబర్ 19: మండలానికి చెందిన 40 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.11.80 లక్షల విలువైన ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాములుగౌడ్, విజయభాస్కర్, మల్లారెడ్డి, తిరుపతి, రవినాయక్, లక్ష్మీరాజం, మహేందర్, శ్రీనివాస్, సత్తయ్య, సుధాకర్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## విప్‌పై ఆరోపణలు సరికాదు

పెగడపల్లి, సెప్టెంబర్ 19: ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌పై ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ ఆరోపించారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెగడపల్లి సహకార సంఘంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేస్తుంటే, ప్రభుత్వ విప్ చేయిస్తున్నాడని ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఆయన వెంట సింగిల్ విండో డైరెక్టర్లు సత్తిరెడ్డి, మల్లేశం, సుధీర్, నాయకులు విజయభాస్కర్, మల్లారెడ్డి, తిరుపతి, రవినాయక్, లక్ష్మీరాజం, మహేందర్, శ్రీనివాస్, సత్తయ్య, సుధాకర్, ఆనందం తదితరులున్నారు.

కోరుట్ల: కోరుట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో..

# ముందస్తు అరెస్టు

- 'చలో ప్రజా భవన్' కార్యక్రమానికి వెళ్లకుండా బీఆర్ఎస్ శ్రేణులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

*పంట రుణమాఫీ కాని రైతుల పిలుపు మేరకు 'చలో ప్రజా భవన్' ధర్నాకు వెళ్లకుండా బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. గురువారం ఉదయమే అదుపులోకి తీసుకుని, స్టేషన్లకు తరలించారు.*

మల్లాపూర్/కోరుట్ల/మేడిపల్లి/కథలాపూర్, సెప్టెంబర్ 19: అక్రమ అరెస్టులతో రైతుల ఉద్యమాన్ని ఆపలేరని రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. చలో ప్రజాభవన్ కార్యక్రమానికి వెళ్లకుండా మల్లాపూర్‌లో రైతు సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఇక్కడ నాయకులు లింబారెడ్డి, జీవన్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, నారాయణ, రాజేందర్, తదితరులున్నారు. కోరుట్లలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్, బీఆర్ఎస్ మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఫహీం, యూత్ అధ్యక్షుడు అతిక్, నాగులపేట, కల్లూరు మాజీ సర్పంచులు భాస్కర్‌రెడ్డి, అంజయ్య, కౌన్సిలర్ సత్యం, మాజీ ఎంపీటీసీ గోపాల్, నాయకుడు సందయ్యను అదుపులోకి తీసుకొని, స్టేషన్‌కు తరలించారు. మేడిపల్లి మండలంలో మాజీ ఎంపీటీసీ మకిలి దాస్, నాయకులు దేశవేని కృష్ణ, గంగాధర్, భూమయ్య, తోపారపు అర్జున్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కథలాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, కల్లెడ శంకర్, రిక్కల సంజీవ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 19: ప్రజాపాలనలో ప్రశ్నించడమే తప్పుగా పరిగణిస్తూ నాయకులను పోలీసులతో కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయించడం సరికాదని రైతు ఉద్యమ నాయకుడు పన్నాల తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాభవన్‌కు వెళ్లకుండా తనను లక్ష్మీపూర్‌లో అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారని తెలిపారు.

## మెడికల్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, సెప్టెంబర్ 19: జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను కలెక్టర్ బీ సత్యప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ వివరాలు, డిజిటల్ ల్యాబ్, రీసెర్చ్ రూమ్, లైబ్రరీ, కళాశాలలో తరగతి గదులు, విద్యార్థులు ఎంతమంది ఉన్నారని ప్రిన్సిపాల్ ఎస్ఎస్ఎస్ ఖాద్రీని అడిగి తెలుసుకున్నారు. అలాగే, నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవనాన్ని కూడా విజిట్ చేశారు. భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కళాశాల వసతి గృహాలను కూడా సందర్శించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చన, డాక్టర్ డేవిడ్ ఆనంద్, అనాటమీ డాక్టర్ కళాశిల్ప, పాథాలజీ, ఆర్అండ్‌బీ శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సహకరించాలి

గొల్లపెల్లి, సెప్టెంబర్ 19: గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా వివిధ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి రఘువరణ్ కోరారు. గొల్లపెల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీవో అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన డీపీవో మాట్లాడుతూ, ఓటరు జాబితాల్లో అభ్యంతరాలుంటే తెలియజేయాలన్నారు. ఇక్కడ నాయకులు ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి రఘువరణ్

## విద్యార్థులు ఆటల్లో రాణించాలి

మేడిపల్లి, సెప్టెంబర్ 19: విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ఎంఈవో గంగుల నరేశం సూచించారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో గురువారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. బాలుర విభాగం అండర్-17 (ఖోఖో)లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ, వల్లంపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. అండర్-14 ఖోఖోలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ, జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. వాలీబాల్ పోటీల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ, మేడిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. బాలికల విభాగం అండర్-17 ఖోఖోలో మేడిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ, పోరుమల్ల సన్‌రైజ్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. అండర్ 17 కబడ్డీలో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, పీఈటీలు పుష్పలత, గాజుల నిరంజన్‌కుమార్, కిశోర్, సురేశ్, తిరుమలేశ్, దయాకర్, శ్యామ్, లక్ష్మణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన క్రీడాకారులతో పీఈటీలు

## సమస్యల పరిష్కారానికే ప్రత్యేకాధికారులు

మారుతీనగర్, సెప్టెంబర్ 19 : పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకాధికారులను నియమించినట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఆయా వార్డుల ప్రజలు మంచినీటి సరఫరా, విద్యుత్ సమస్యలకు సంబంధించి డీఈ నాగేశ్వర్, ఇంటి పన్ను, పేరు మార్పిడి, ఇతర సమస్యలపై అక్షయ్‌కుమార్, పారిశుధ్య సమస్యలపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, భవన నిర్మాణ అనుమతుల కోసం టౌన్ ప్లానింగ్ అధికారి రాజేంద్రప్రసాద్, కార్యాలయ సమస్యలపై మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం

మల్లాపూర్, సెప్టెంబర్ 19: రేగుంట ప్రాథమిక పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో ఏడో తరగతి చదివిన విద్యార్థులు రూ. 10 వేల విలువైన సౌండ్ సిస్టం గురువారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకర్‌బాబు, పూర్వ విద్యార్థులు వినోద్, రవి, శేఖర్, అశిఫ్, నరేశ్, శ్రీనివాస్, శేఖర్, రంజిత్, అజిత్, విజయ్, రాము, ప్రదీప్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మోరపెల్లిలో సామాజిక తనిఖీ గ్రామసభ

గ్రామసభలో ఉపాధి పనుల వివరాలు చదివి వినిపిస్తున్న అధికారులు

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 19: మోరపెల్లి గ్రామంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీల్లో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో చేపట్టిన ఉపాధిహామీ పనులపై చర్చించి, వివరాలు చదివి వినిపించారు. కార్యక్రమంలో పరిశీలకుడు మోహనాచారి, పీఏసీఎస్ చైర్మన్ మైపాల్ రెడ్డి, స్పెషల్ అధికారి నరేశ్, కార్యదర్శి రాజిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగరాజం, సామాజిక తనిఖీ బృందం సభ్యులు, కూలీలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

మాజీ జడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత

సారంగాపూర్, సెప్టెంబర్ 19: రేచపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి తండ్రి రాజమల్లారెడ్డి మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని గురువారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ పరామర్శించారు. అలాగే, పెంబట్ల గ్రామానికి చెందిన వొద్దినేని సుగుణాకర్ రావు, తేలు సాయిచరణ్, లక్ష్మీదేవిపల్లికి చెందిన సాంబారి గంగాధర్ కుమారుడు మహేశ్ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీలు మహేశ్, నాగ భూమయ్య, పాత పద్మ-రమేశ్, విండో చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి, నాయకులు ఒడ్నాల జగన్, సాతల్ల రమేశ్, తేలు రాజు, నరేశ్, రవి, సిలివేరి మదన్, రాజు, వెంకటేశ్, ప్రతాప్, అంజన్న, మహేశ్, గంగాధరి, మల్లేశం, తదితరులున్నారు.

## సరస్వతీ శిశు మందిర్‌లో గణిత విజ్ఞాన మేళా

కోరుట్ల, సెప్టెంబర్ 19: పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో గురువారం నాలుగు జిల్లాల శిశు మందిరాల (సిద్దిపేట, జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల) విభాగ స్థాయి గణిత విజ్ఞాన మేళా కార్యక్రమం నిర్వహించారు. మేళాను జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించగా, నాలుగు జిల్లాల సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు తమ సృజనాత్మకతను జోడించి తయారు చేసిన వివిధ ప్రయోగాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, మండల విద్యాధికారి గంగుల నరేశం, శిశు మందిర్ ప్రతినిధులు డాక్టర్ వేముల రవికిరణ్, సత్యనారాయణ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, వనపర్తి చంద్రమోహన్, నీలి శ్రీనివాస్, గోపు వెంకటేశ్, అందె శివప్రసాద్, ఎలిమిల్ల మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలి

మారుతీనగర్ : ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషన్ మోహన్

మారుతీనగర్, సెప్టెంబర్ 19: ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఈ నాగేశ్వరరావు, ఇన్‌చార్జి ఎస్ఈ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఈఈ విష్ణు, జవాన్ ముజీబ్, నిజాం, అశోక్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, సెప్టెంబర్ 19: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మున్సిపల్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవా అక్షర రూపంలో కూర్చొని ఆకట్టుకున్నారు. ఇక్కడ కమిషనర్ తిరుపతి, ఎన్మిరాన్మెంట్ ఇంజనీరు గోనెల మహేశ్, హేమంత్, గౌతమ్, మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

## బీమా సౌకర్యం కల్పించాలి

జగిత్యాల, సెప్టెంబర్ 19: గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కలెక్టరేట్‌లో గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కోమటి చంద్రశేఖర్, పులి మల్లేశం, వంగ రాజేశం, సాతళ్ల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తక్కళ్లపల్లి వాసికి డాక్టరేట్

మల్యాల, సెప్టెంబర్ 19: మల్యాల మండలం తక్కళ్లపల్లికి చెందిన ముత్యంపేట గంగాధర్ 'కరీంనగర్ జిల్లా కథలు-తెలుగు భాషా సాహిత్యం' అంశంపై పరిశోధన చేసి సమర్పించగా, ఉస్మానియా యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. గంగాధర్ పెగడపల్లి మండలం సుద్దపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.

## పరిశుభ్రతపై అవగాహన

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 19: పట్టణంలోని ఒకటో వార్డు (కూసరి వాడ)లో గల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత ఆధ్వర్యంలో హ్యాండ్ వాచ్‌డేను పురస్కరించుకొని వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సీహెచ్ నీలవేణి, ఎం మమత, రజినీ, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే క్రీడాకారుడికి ఎమ్మెల్యే అభినందనలు

కొత్తపల్లి, సెప్టెంబర్ 19 : జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ స్టేడియం ఆవరణలోని ఇండోర్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్‌లో పాల్గొని బంగారు పతకం సాధించిన ఏదుల్ల కృషిత్‌ను ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ వై సునీల్‌రావు గురువారం క్యాంపు కార్యాలయంలో అభినందించారు. రాబోయే రోజుల్లో మరిన్ని పతకాలు సాధించేలా శిక్షణ పొందాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏదుల్ల రాజశేఖర్, దిండిగాల మహేశ్, తోట రాములు, తుల బాలయ్య, కోచ్ ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Shanigarapu Nishika, D/o. Shanigarapu Ganesh, H.No: 4-15, Rudrangi, Rajanna Sircilla Dist. My Daughter Name is Changed as Shanigarapu Junia D/o. Shanigarapu Ganesh.
NTK-333470

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## ఓటరు జాబితాలపై నాయకులతో అధికారుల సమావేశం

పెగడపల్లి: వివిధ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి

పెగడపల్లి/సారంగాపూర్/రాయికల్/వెల్గటూర్/ధర్మపురి/మేడిపల్లి/కొడిమ్యాల/మల్యాల/మల్లాపూర్/మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 19: పెగడపల్లి, సారంగాపూర్, రాయికల్, వెల్గటూర్, ధర్మపురి, మేడిపల్లి, మల్యాల, మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయాల్లో గురువారం ఓటరు జాబితాలపై అన్ని పార్టీల నాయకులతో అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని, 28న తుది జాబితాలను విడుదల చేస్తామని తెలిపారు. ఈ సమావేశాల్లో పెగడపల్లి మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రావు, ఎంపీడీవోలు శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, లచ్చాలు, చిరంజీవి, విజయలక్ష్మి, రవీందర్, పద్మావతి, స్వాతి, స్వరూప, జగదీశ్, రామకృష్ణ, తహసీల్దార్ రవీందర్, ఎంపీవోలు మహేందర్, శశికుమార్, రామకృష్ణరాజు, నరేశ్, ప్రవీణ్, వాసవి, మహేశ్వర్‌రెడ్డి, మెట్‌పల్లి మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, నాయకులు మల్లారెడ్డి, రాములుగౌడ్, కొమురయ్య, భూమేశ్వర్, శంకరయ్య, మల్లారెడ్డి, భాస్కర్, తిరుపతి, మల్లేశం, రవినాయక్, వెంకన్న, పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, సుంకెట నారాయణరెడ్డి, డబ్బ రమేశ్ రెడ్డి, బండి స్వామిగౌడ్, దొంగ ఆనందరెడ్డి, జనగం శ్రీనివాస్, గాజుల మల్లేశం, నల్ల తిరుపతిరెడ్డి, తీపిరెడ్డి అంజిరెడ్డి, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, శ్రీనివాస్, రాజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రోపోనిక్స్ విధానంలో పంటలు సాగు చేయాలి

కోరుట్ల, సెప్టెంబర్ 19: హైడ్రోపోనిక్స్ విధానం ద్వారా పంటలు సాగు చేస్తే తక్కువ భూమిలో అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మండలంలోని అయిలాపూర్ రైతువేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం, జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ అనువర్తనాల ఉపయోగం, హైడ్రోపోనిక్స్ విధానంలో పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ వ్యవసాయం చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ మదన్‌మోహన్, మండల వ్యవసాయాధికారి నాగమణి, జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రజియా సుల్తానా, డాక్టర్ భవ్యశ్రీ, రైతులు పాల్గొన్నారు.

రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

## టాస్క్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 19 : తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నగరంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు '21వ సెంచరీ ట్రాన్స్ఫారబుల్ స్కిల్స్' పేరిట మూడు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ ఆంటోనీ డిసౌజ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్, మేనేజ్‌మెంట్, అనలిటికల్ లీడర్‌షిప్ స్కిల్స్ పెంచుకునేందుకు ఈ శిక్షణ తరగతులు దోహదపడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీవో డాక్టర్ మహ్మద్ అబ్దుల్ సలీం, ఏసీవో బీ సంపత్ కుమార్, ఏవో బీ శ్రవణ్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

కార్పొరేషన్, సెప్టెంబర్ 19: నగరంలో అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చూడాలని నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. గురువారం నగరంలో సాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. నగరంలో రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా చూడాలన్నారు. గురువారం సాయంత్రం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం అస్యూరెన్స్ జనరల్ ఫండ్ కింద చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే 35వ డివిజన్‌లోని సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛతపై జరిగిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చాడగోండ బుచ్చిరెడ్డి, నగరపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

మానకొండూర్, సెప్టెంబర్ 19: పారిశుధ్య కార్మికులు ఊరును శుభ్రంగా ఉంచడంతో పాటు తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమంలో భాగంగా గురువారం మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సఫాయి మిత్ర సురక్ష కింద వైద్య శిబిరం ఏర్పాటు చేసి, పలువురు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య కార్డులు, బీమా పత్రాలు, విధుల నిర్వహణకు అవసరమైన రక్షణ సామగ్రి అందజేసి మాట్లాడారు. ఒక్కొక్క కార్మికుడికి మున్సిపల్, పంచాయతీ తరపున రూ. 440 చెల్లించి, జిల్లాలోని సుమారు 1300 మంది గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. జీవనజ్యోతి కింద రూ. 2లక్షల వరకు ప్రమాద, సహజ మరణాలకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే తొలిసారిగా కరీంనగర్ జిల్లాలో పారిశుధ్యకార్మికులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల